క్లుప్తంగా

భూ సేకరణ సర్వే

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల క్లస్టర్ పరిధిలో బునాదిగాని కాల్వ వెడల్పునకు భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జగన్నాధరావు ఆధ్వర్యంలో సోమవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బునాదిగానికాలవకు ఇరువైపులా కొలతలు నిర్వహించారు. సర్వేలో డిప్యూటీ తహసీల్దార్ జైపాల్‌రెడ్డి, ఏఈలు యాదగిరి, నవీన్, సాయి, జూనియర్ అసిస్టెంట్ సంజీవ పాల్గొన్నారు.

వీఓఏపై విచారణ

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల గ్రామానిచి చెందిన సంఘబంధం వీఓఏ విజయపై వచ్చిన ఫిర్యాదుపై సోమవారం ఫిర్యాదుపై డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ జంగారెడ్డి, శ్రీనిధి ఆర్‌ఎం రామకృష్ణ, ఏపీఎం నర్సింహ సోమవారం గ్రామంలో విచారణ నిర్వహించారు. గ్రామంలో శ్రీనిధి రుణాలను తీసుకున్న మహిళల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఏపీడీ జంగారెడ్డి తెలిపారు. విచారణలో జిల్లా సమాఖ్య ప్రధాన కార్యదర్శి రచ్చ పల్లవి, శ్రీ నిధి మేనేజర్‌లు సంధ్య, శ్రీనువాస్‌రెడ్డి, సంతోష్, సీసీ కొమురయ్య, గ్రామ సంఘం అధ్యక్షురాలు మమత, కార్యదర్శి ఇంద్రజ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

చౌటుప్పల్ : పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మాజీ మండల అధ్యక్షుడు రిక్కల సుధాకర్‌రెడ్డి అన్నారు. జీఎస్టీ ప్రీమియం తగ్గింపుపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, నాయకులు జంగయ్య, పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె చిరంజీవి, కట్ట కృష్ణ, ఊడుగు యాదయ్య, వెంకటేశం, కడారి అయిలయ్య, గోశిక పురుషోత్తం, కడవేరు పాండు, బుడ్డ సురేష్, ఊదరి రంగయ్య, ఎల్లంకి పాండు, నల్ల శివప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, వి.రమాకాంత్, లింగస్వామి పాల్గొన్నారు.

'గో విజ్ఞాన' పుస్తకాలు అందజేత

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామం సంగిశెట్టి నర్సయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం శ్రీ వైష్ణవి ఠాకూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గో విజ్ఞాన పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల కన్వీనర్ బిజ్జాల ఈశ్వర్, గ్రామ కన్వీనర్ శ్రీనివాస్ మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామస్తులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని శేరిగూడెం గ్రామానికి చెందిన సురేష్ ఇటీవల మృతి చెందాడు. సోమవారం గ్రామానికి పలువురు సురేష్ కుంటుంబ సభ్యులను పరామర్శించి రూ.47వేలు ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కర్తల స్వామికి రూ.23వేలు ఆర్థిక సాయం అందజేశారు.

బొమ్మలరామారం : మండలంలోని హాజీపూర్ గ్రామానికి చెందిన నరహరి కూతురు లహరి ఉన్నత చదువుల కోసం స్వామి వివేకనందా ట్రస్ట్ చైర్మన్ ఫక్కీరు రాజేందర్ రెడ్డి సోమవారం రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బెమ్మడి బుచ్చి రెడ్డి, ఫక్కీరు ప్రతాప్ రెడ్డి, దాసరి మల్లారెడ్డి, కొలిపాక వెంకటేష్, బేతాల మహేందర్, జల్లి మల్లేష్, శంకరయ్య పాల్గొన్నారు.

జిల్లా అధికార ప్రతినిధిగా అన్నెపు భాస్కర్

మోత్కూరు : విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మోత్కూరు పట్టణానికి చెందిన అన్నెపు భాస్కర్‌ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ ముదిరాజ్ సోమవారం నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మేడి శ్రీను, అన్నెపు హరీష్, కొలిపాక మత్స్యగిరి, గొడుగు రాము, శ్రవణ్, నువ్వుల మహేష్, హరిబాబు, సాయిరామ్ పాల్గొన్నారు.

గురు పూజోత్సవం

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ప్రాథమిక పాఠశాలలో సోమవారం గురు పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.ఉపేందర్‌జీ, ఉపాధ్యాయులు గణేష్, గోపాల్‌రెడ్డి, కృష్ణయ్య, స్వర్ణలత, తనుశ్రీ, చిల్ల ప్రేమలత, మల్లేష్, వెంకన్న,కమలాకర్, మల్లేష్, ధనలక్ష్మీ, సుభద్ర పాల్గొన్నారు.

సదస్సు జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో మంగళవారం నిర్వహించనున్న ప్రజా సదస్సును జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సీపీఎం పట్టణ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వనం రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మాతయ్య, బండెల ఎల్లయ్య, కల్లూరి నాగమణి, అంజయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తయ్యేనా?

- గురజాల – చౌల్లరామారం డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 25కోట్లు మంజూరు
- ఏడాది క్రితం పనులు ప్రారంభం
- కల్వర్టు, మట్టి పనులు మాత్రమే పూర్తి.. నేటికీ మొదలు కాని బీటీ పనులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు


అడ్డగూడూరు వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలు

అడ్డగూడూరు : శాలిగౌరారం మండలంలోని గురుజాల ఎక్స్ రోడ్ నుంచి మానాయికుంట, అడ్డగూడూరు మీదుగా మండలంలోని చౌళ్లరామారం వరకు చేపట్టిన డబుల్ రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఆయా గ్రామాలను కలుపుతూ ఉన్న ప్రస్తుత రోడ్డు గుంతలమయంగా మారి అధ్వానంగా తయారవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఈ రోడ్డును డబుల్ రోడ్డు మార్చడానికి గతేడాది మార్చిలో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. 12 కిలో మీటర్ల డబుల్ రోడ్డు పనులకు సీఆర్ఐఎఫ్ నిధుల నుంచి రూ. 25కోట్లు కేటాయించింది. దీంతో గతేడాది మార్చి 16న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కాగా పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ గురుజాల ఎక్స్‌రోడ్డు నుంచి చౌల్లరామరం స్టేజీ వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మట్టిని పోసి కల్వర్టు నిర్మాణ పనులు పూర్తి చేశారు. కానీ బీటీ పనులు మాత్రం నేటికీ మొదలు కాలేదు.

అసంపూర్తి పనులతో అవస్థలు

గురుజాల – చౌల్లరామరం వరకురోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డంతా గుంతలమయంగా మారడంతో ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిలిచి గంతులు కన్పించక ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇప్పటికై న ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి అసంపూర్తిగా నిలిచిన రోడ్డు పనులను పూర్తి చేయించాలని కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



రోడ్డు పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. గ్రామానికి పాఠశాలల బస్సులు రాకపోవండతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. అధ్వానంగా ఉన్న రోడ్డుపై నిత్యం ప్రమాదాలు జరుతున్నాయి. ఇప్పటికైనాప్రభుత్వం అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం. – మెత్కు భిక్షం, అడ్డగూడూరు

పనులు పూర్తి చేయాలని ఆదేశించాం

గురుజాల–చౌల్లరమారం వరకు చెపట్టిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌ను ఆదేశించాం. గురుజాల–మానాయికుంట మధ్యలో మూడుచోట్ల కల్వర్టు నిర్మాణం కోసం, అడ్డగూడూరు–గోవిదాపురం మధ్యలోని గల నక్కల వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉంది. రోడ్డు విస్తరణ పనులతో పాటు చేపట్టాల్సిన పనులపై ప్రభుత్వానికి నివేదిక అందజేశాం. – స్వామి, ఆర్ అండ్‌బీ ఏఈ

ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ హనుమంత రావు


ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

భూదాన్‌పోచంపల్లి : ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మండలంలోని పెద్దరావుపల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. గ్రామానికి మొత్తం ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయని, వాటిలో ఎన్ని ప్రగతిలో ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శివాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ సంగెం బాలకృష్ణ, స్థానికులు ఏనుగు దర్శన్‌రెడ్డి, చేగూరి ప్రభాకర్, ఎండీ లాయిక్ పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ..

బీబీనగర్: మండలం చిన్నరావులపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలను కలెక్టర్ హనుమంతరావు సోసోమవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన మెనూ, నాణ్యతపై, ఉపాధ్యాయుల బోధనపై ఆరా తీశారు. పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, సంఖ్య పెరిగేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.

మెరుగైన బోధన అందించాలి

భువనగిరి : విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి డీఈవో సత్యనారాయణ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎంఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన టీఎల్ఎం, ఎఫ్ఎల్ఎం మేళా, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. టీఎల్ఎం, ఎఫ్ఎల్ఎం విధానాల ద్వారా విద్యార్థులకు చదవడం, రాయడంతో పాటు గణితంలో నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. టీఎల్ఎం మేళాకు 140 ఎగ్జిబిట్స్ ప్రదర్శించగా ఇందులో 11 టీఎల్ఎంలను జిల్లా స్థాయి మేళాకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ ఎంఈవో నాగవర్ధన్‌రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్, అండాలు,ఎండీ జాకీర్‌బాబ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనాన్ని సోమవారం మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాంరెడ్డి సోమవారం స్థానిక ఎస్ఐ అశోక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భవనంలో ఏర్పాటు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాను తిలకించారు. అనంతరం టీఎల్ఎం ప్రదర్శించిన ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మోర బాలగంగాధర్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జ్యోతి, రాజగోపాల్, రమేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటరు జాబితాపై సమావేశాలు


మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ డి.బాలాజీ

మోత్కూరు : మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై సోమవారం ఎంపీడీవో డి.బాలాజీ అధ్యక్షతన రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డి.బాలాజి, ఎంపీవో పైళ్ల జనార్దన్‌రెడ్డి, సూపరింటెండెంట్ యాదగిరి, బొల్లు యాదగిరి, గూదె మధుసూదన్ యాదవ్, కురుమేటి యాదయ్య, తీపిరెడ్డి సోమిరెడ్డి, అన్నెపు వెంకట్ పాల్గొన్నారు.

రామన్నపేట : ఎంపీటీసీల వారీగా ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలపై సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ పార్టీల నాయకులు ఎండీ జమీరొద్దిన్, పోచబోయిన మల్లేశం,బండ మధుకర్‌రెడ్డి, నర్సింహ, ఎర్ర రమేష్, నరేందర్, మల్లేశం, ఫజల్‌బేగ్ పాల్గొన్నారు.

వలిగొండ : మ స్థానిక సంస్థల ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష సమావేశాన్ని ఎంపీడీవో జలంధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, సిర్పంగి స్వామి, జానీ అఫ్రోజ్, బల్గూరి నరేష్ రెడ్డి, గర్దాసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ శంకరయ్య ఆధ్వర్యంలో స్థానిక ముసాయిదా ఓటరు జాబితాపై అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు, నాయకులు వల్లంభట్ల శ్రీనివాసరావు , మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ చిత్తలూరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఫొటో ఎక్స్‌ఫో' వాల్ పోస్టర్ ఆవిష్కరణ


భూదాన్‌పోచంపల్లి : వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఫొటో గ్రాఫర్స్ యూనియన్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్‌లో ఈ నెల 19, 20, 21వ తేదీల్లో నిర్వహించనున్న ఫొటో ఎక్స్‌ఫో వాల్ పోస్టర్‌ను సోమవారం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలోయూనియన్ జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి హరిరెడ్డి, కోశాధికారి దశరథ , శ్రీనివాస్, గణేశ్, చింతల రామకృష్ణ, కేమ విష్ణుమూర్తి, సీత శ్రవన్, మక్తాల కృష్ణ, కృష్ణానందం, రవ్వ నవీన్, సిద్దేశ్వర్, గణేశ్, స్వామి, బాల్‌లింగం, బాలరత్నం, వంశీదర్, జంగయ్య, సదానందం, చెక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామన్నపేట : ఈ నెల 19,20,21తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఫోటో ఎక్స్ ఫో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను సోమవారం ఫొటోగ్రాఫర్ల యూనియన్ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చిల్లా హరిరెడ్డి, తునికి దశరథ, బాషమల్ల సంతోష్, ఉపేందర్, గణేష్, అశోక్‌బాబు, యాదయ్య, వెంకటరమణ, వెంకటేష్ పాల్గొన్నారు.

దివ్యాంగులను మోసం చేస్తున్న ప్రభుత్వం


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, దివ్యాంగులు

భువనగిరిటౌన్ : దివ్యాంగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్, దివ్యాగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర, నర్సింహ, శంకర్, సుధాకర్, మచ్చ ఉపేందర్, అనిల్, శ్రీనివాస్, దేవేందర్, రోశమ్మ, రాణి, చంద్రస్వామి, సుధాకర్, ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలి

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని మేళ్లచెరువు తండా నుంచి మండల కేంద్రం వరకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తండా నుంచి పాదయాత్ర నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, పొట్ట శంకరయ్య, పల్లె మల్లారెడ్డి, వీరమళ్ల యాదయ్య, పందుల యాదగిరి పాల్గొన్నారు.

టీజీబీ మేనేజర్ బదిలీ

ఆలేరు: ఆలేరు పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు(టీజీబీ) మేనేజర్ చిలుకూరి రామకృష్ణ భద్రాచలం బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హైదరాబాద్ బ్రాంచ్ నుంచి బదిలీపై వచ్చిన నిశాంత్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బ్యాంకులో జరిగిన బదిలీ, వీడ్కోల సమావేశంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేష్‌తోపాటు పలువురు చేనేత కార్మికులు రామకృష్ణను సన్మానించారు.

కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు

– ఆందోళనలో అన్నదాతలు

మోత్కూరు : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారుతోంది. వ్యవసాయ పొలాల వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు సాంకేతిక కారణాలతో కాలిపోతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సొంత ఖర్చులు పెట్టుకుని మండల కేంద్రంలోని మరమ్మతులు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో సోమవారం పలు గ్రామాలకు చెందిన రైతులు మరమ్మతుల కేంద్రం ఎదుట నిరసన తెలిపారు. ఆయిల్ ఫిల్టర్ సక్రమంగా చేయడం లేదని, నాసి రకం కాపర్ వైరు వైరింగ్ చేస్తున్నారని ఆరోపించారు. మరమ్మతులు చేసిన రెండు రోజులకే ట్రాన్స్‌ఫార్మర్లు మళ్లీ కాలిపోతున్నాయని రైతులు వాపోయారు. ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు షెడ్డు కాంట్రాక్టర్ అలసత్వంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఏడీఈ వివరణ ..

ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు షెడ్డులో వర్కర్ల కొరత ఉందని, దీంతో ట్రాన్స్‌ఫార్మర్లలో జాప్యం వాస్తవమేనని ఎస్‌పీఎం ఏడీఈ గండె శ్రీనివాస్ తెలిపారు. ఇతర ఎస్‌పీఎం కేంద్రాల నుండి సిబ్బందిని మోత్కూరుకు పిలిపించి రైతులకు సకాలంలో ట్రాన్స్‌ఫార్మర్ అందించే విధంగా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

స్కూల్ బ్యాగుల అందజేత

గుండాల : మండలంలోని వెల్మజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వెల్ ఇంటిగ్రేషన్ పరిశ్రమ ఆధ్వర్యంలో సోమవారం స్కూల్ బ్యాగులు అందజేశారు. విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గౌసొద్దిన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బొడ్డుపల్లి రేణుక, మాధవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

చౌటుప్పల్ రూరల్: చేయూత పింఛన్ ఇవ్వడానికి ప్రభుత్వం విధించిన (ఐరీస్) కంటి గుర్తింపుతో వృద్ధులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ సందీప్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిర్కటి నిరంజన్‌గౌడ్, కైరంకొండ అశోక్, లక్ష్మయ్య, తగరం సుభాష్ చంద్రబోస్, ఢిల్లీ మాధవ రెడ్డి, చిన్నం బాలరాజు, కత్తుల పరమేష్, జింకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా సరఫరాలో ప్రభుత్వాలు విఫలం


యాదగిరిగుట్ట : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరి : రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. యూరియా సరఫరా చేయాలని, వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని,దెబ్బతిన్న రోడ్డు, కల్వర్టలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ప్రణయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఇమ్రాన్, దాసరి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు, పుట్ట రమేష్, సత్తయ్య, వెంకటేష్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎ దుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డి ప్యూటీ తహసీల్దార్ వెంకట్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, మండల సహాయ కార్యదర్శి పుల్కరం మల్లేష్, అంజయ్య, బుషిపాక నర్సింహ్మ, అబ్బయ్య, దేగ ఎర్రబాబు, మొగుళ్ల తిరుపతిరెడ్డి, దొండ ఎల్లయ్య, దొండ రాములు, పోచం కన్నయ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్ అన్నారు. యూరియా కొరతను నివారించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ గణేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, పట్టణ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, పెంటయ్య, బంగారు, సుబ్బురు నర్సయ్య, పుష్ప, బండపల్లి నర్సయ్య, స్వామి, నర్సమ్మ పాల్గొన్నారు.

యూరియా అందుబాటులో ఉంచాలి

ఆలేరురూరల్ : రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఆంజనేయులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ , కనకయ్య, పోతు ప్రవీణ్, సీత నర్సయ్య, చంద్రయ్య, జానమ్మ, దానయ్య, పల్లె వెంకటయ్య, యాకూబ్, వీరయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రైతులకు సరిపడా యూరియా అందజేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ లావణ్యకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, వెంకటేష్, రాములు, బుచ్చిరెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

వలిగొండ : రైతులకు యూరియా సరఫరా చేయాలని సోమవారం సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ దశరథకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సలిగంజి వీరాస్వామి, బోడ సుదర్శన్, ఎలగందుల అంజయ్య, ఎల్లంకి మహేష్, సల్వాద్రి రవీందర్, సత్యనారాయణ,నరిగే యాదయ్య, కట్ల యాదగిరి, మల్లేశం,బత్తుల బిక్షపతి, చేగురి పాపయ్య, కోయగుర్ రాముల్లు, పాల్గొన్నారు.


భువనగిరి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు


మోత్కూరు : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

ఆర్డీఓకు వినతి

చౌటుప్పల్ : ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగిళ్ల మోహన్‌రెడ్డి, పిల్లి శంకర్, కొండూరు వెంకటేష్, టంగుటూరి రాములు, ఉడుత రామలింగం, రొండి నర్సింహ, అంజయ్య, సుదర్శన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోసీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, రమేష్, మలయ్య, యాదగిరి, గంగాపురం వెంకటయ్య, వీరమల్ల వెంకటయ్య, రవీందర్, రమేష్ పాల్గొన్నారు.

గుండాల : రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ ఎస్.హరికృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.హరిశ్చంద్ర, నాయకులు దయాకర్‌రెడ్డి, బద్దుల శ్రీను, స్వామి, వెంకటయ్య, బక్కయ్య, యాదయ్య, జోసఫ్, భిక్షం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా యూరియా అందించాలి

రాజాపేట : యూరియా కొరతను నివారించాలని కోరుతూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో రాజాపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ అనితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిగుళ్ల లింగం, నాయకులు మూల హరినాథ్, జంగా అంజయ్య, మంగ ఐలయ్య, గంధమల్ల రాజయ్య, గొడుగు నరసింహ, జాల నరసింహులు, దయ్యాల సిద్దులు, పాశం సుధాకర్, నీల రాములు, బాలరాజు పాల్గొన్నారు.

యూరియా ఇబ్బందులు తొలగించాలి

మోటకొండూర్ : యూరియా ఇబ్బందులు తొలగించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ నాగదివ్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, మండల కార్యదర్శి మాణిక్యం, ఆలేటి బాలరాజు, ముసుగు పెంటారెడ్డి, బోళ్ల శ్రీను, పల్లె వెంకన్న, శంషుద్దీన్, రాధమ్మ, పాండు, ఉమా పాల్గొన్నారు.

బొమ్మలరామారం : రైతులకు సరిపడా యూరియా అందించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సునీల్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అన్నెమైన వెంకటేష్, పిట్టల శంకర్, పలపు మల్లేష్, వడ్లకొండ భారతమ్మ, రాజప్ప, లక్ష్మణ్ నాయక్, రెడ్యానాయక్, సుజాత పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చూడాలి

అడ్డగూడూరు : రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని.. ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శేషగిరి రావుకి వినతిపత్రం అందజేవారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయక కార్యదర్శి చేడే చంద్రయ్య, సీపీఐ మండల కార్యదర్శి రేకల శ్రీనివాస్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్, వెంకన్న, బెల్లి శ్రీకాంత్ నాగేష్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లి: యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు అనంతరం తహసీల్దార్ దేశ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య, గుంటిపల్లి సత్తయ్య, సత్యనారాయణ, నర్సింహులు, పక్కిరా నాయక్, కైలాసం, బూమయ్య పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

యూరియా కొరతను నివారించాలని సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ ఆధ్వర్యంలో సోమవారం సహకార కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.


ఆత్మకూరు(ఎం) : ధర్నా చేస్తున్న నాయకులు


అడ్డగూడూరులో..


మోటకొండూర్‌లో..

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని కొండగడప ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు యాదగిరిలక్ష్మిని పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సత్తయ్య, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

భూదాన్‌పోచంపల్లి : పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో పంచాయతీ కార్మికుల జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మధు, ఉపేందర్, స్వామి, శంకర్, జయమ్మ, లింగస్వామి, శారద, అమృత, గంగయ్య, అంశమ్మ, దుర్గయ్య, నర్సింహ పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

ఆలేరు: విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈఓ ఎర్రలక్ష్మి అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలోని జెఎంజె పాఠశాలలో 69వ ఎస్‌జీఎఫ్ మండస్థాయి పోటీలను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జ్ హెచ్ఎం ఆగ్నెస్, వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్, మాదాస్ జోసఫ్, రీటా, భాస్కర్, వసంతకుమార్, కవిత, విజయలక్ష్మి, వరలక్ష్మి, సందీప్, సుహాసిని, శ్రీలత, శివకుమార్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.